ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

2. ద్వేషం, దూషణలు ఎటువంటి సమస్యకైనా పరిష్కారాలు కాబోవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

3. కేంద్ర మంత్రి వర్గం ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన, సముద్ర మంథన్, పీఎం కిసాన్ పథకాలకు ఆమోదాన్ని తెలియజేసింది.

4. గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో జూడో స్వర్ణ పతకం, జావెలిన్ త్రోలో రెండు పతకాలతో భారతీయ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చూపారు.

------------------------------

**PM-AP KARNATAKA VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ లో 18 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన జాతీయ రహదారులు, విద్యుత్, సెమీ కండక్టర్ యూనిట్లు సహా అనేక ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. తొలుత విశాఖపట్నం భోగాపురం వద్ద నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో సుమారు ఐదు వేల ఆరు వందల నలభై కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయబడిన ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, సంవత్సరానికి 6 మిలియన్ల మంది ప్రయాణీకులకు

సేవలందించేలా రూపకల్పన చేశారు. నూతన విమానాశ్రయం ఈ ప్రాంతంలో వైమానిక అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులు ఉపాధి కల్పనకు గణనీయమైన ఊపునిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నంలో నాలుగు వందల అరవై కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేస్తున్న ఏఎస్ఐపీ సెమీకండక్టర్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

5 వేల 550 కోట్ల రూపాయలతో కర్నూల్ 4వ దశ పునరుత్పాదన కేంద్ర ప్రాజెక్టు శంకుస్థాపన, 3 వేల 550 కోట్ల రూపాయల కర్నూల్ పవన విద్యుత్ ప్రాజెక్టు, 800 కోట్ల వ్యయం కాగల అనంతపురం సౌర విద్యుత్ ప్రాజెక్టు, లింగ సముద్రం వద్ద పెంచల కోన ఏర్పేడు 565 జాతీయ రహదారి సహా ప్రధానమంత్రి ఇతర ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. నూతన రహదారి ప్రాజెక్టు విజయవాడకు పరిసర నగరాలతో గల రద్దీని తగ్గించి అనుసంధానాన్ని మెరుగుపరచగలదని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని కర్ణాటక చేరుకుని అక్కడ స్వామి వివేకానంద సాంస్కృతిక యువ కేంద్రం - వివేక స్మారకను ప్రారంభిస్తారు. 81 వేల చదరపు అడుగుల ప్రాంతంలో ఏర్పాటైన ఈ కేంద్రంలో ఎగ్జిబిషన్ హాల్, 4డి ఎక్స్ పీరియన్స్ కేంద్రం, 700 మందికి సరిపడే సమావేశ మందిరం, గ్రంథాలయం, ధ్యాన యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక పోటీ  పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా వివేక స్మారక కలిగి ఉంది.

**NSD**

---------------------------

**PM-MESSAGE YOUTH**

ద్వేషం, దూషణలు ఎటువంటి సమస్యకైన పరిష్కారాలు కాబోవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ పై యువతనుద్దేశించి పోస్టు చేసిన వీడియో సందేశంలో ప్రధానమంత్రి దారితప్పిన యువత పట్ల సానుభూతితో మెలగాలని వారు జాతి నిర్మాణంలో బాగస్వాములయ్యేందుకు మద్ధతునివ్వాలని కోరారు. ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ... తనను స్వర్గాస్తురాలైన

తన తల్లిని కొంతమంది దుర్భాషాలు ఆడడాన్ని దేశం సహా ప్రపంచం చూసిందని అయితే అటువంటి యువతను కోర్టుకు ఈడ్చి సామాజిక వివక్షకు గురి చేయడం కన్న వారిని సరైన దారిలో పెట్టడమే సబబని చెప్పారు. దేశం పలు రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ ముందంజ వేస్తోందని యువత ఇందులో భాగమై తమ కలలను సాకారం చేసుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**CABINET- PM- SSY**

నీటిపై తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 'ప్రధాన మంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... 5 వేల 70 కోట్ల రూపాయల ఖర్చు కాగల ఈ పథకం ఐదేళ్ల పాటు అమలులో ఉంటుంది. దీనికోసం అదనంగా ఎలాంటి భూసేకరణ అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న జలాశయాలు, కాలువలు, పారిశ్రామిక చెరువులను ఉత్పాదక ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**S/B – ASHWINI VAISHNAV**

**NSD**

---------------------------

**Samudra Manthan**

84 వేల 84 కోట్ల రూపాయల వ్యయంతో, రానున్న అయిదేళ్ళ పాటు చేపట్టనున్న సముద్ర తీర అన్వేషణ పథకం సముద్ర మంథన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని తెలిపిన సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, offshore exploration సరఫరా వ్యవస్థలో ఈ పథకం అనేక సమగ్ర పద్ధతులను ప్రవేశపెడుతుందని, తద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురు నిల్వలను అందుబాటులోకి తేగలదని భావిస్తున్నట్లు చెప్పారు. దేశీయ చమురు సహజ ఉత్పత్తి పెంపు, గణనీయమైన ఉపాధి అవకాశాలు,

స్వయం ప్రతిపత్తి సాధన వంటి అనేక ప్రయోజనాలు ఈ పథకం వల్ల ఒనగూడగలవని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

---------------------------

**PM Kisan - Cabinet nod**

వచ్చే అయిదేళ్ళ పాటు పీఎం కిసాన్ పథకాన్ని కొనసాగించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేసిందని సమాచార ప్రసార మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలియజేశారు. 2026-27 నుంచి 2030-31 మధ్య అమలయ్యే ఈ పథకం కోసం 3.15 లక్షల కోట్ల రూపాయలను కేటాయించామని మంత్రి చెప్పారు. వ్యవసాయదారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం, అర్హులైన రైతు కుటుంబాలకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా పారదర్శకమైన ఆర్థిక మద్దత్తునందిస్తోందని చెప్పారు. ఇప్పటివరకూ 23 విడతల్లో 4.47 లక్షల కోట్ల రూపాయల మొత్తాన్ని రైతు ఖాతాల్లోకి బదలీ చేశామని పేర్కొన్నారు. పథకం ద్వారా అందుతున్న సహాయం విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, ఎరువుల కొనుగోలు సహా నీటి పారుదల ఇతర వ్యవసాయ అవసరాలకు వినియోగపడుతుందని చెప్పారు.

**NSD**

---------------------------

**IND - Pak**

పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై పాక్ ప్రభుత్వ దళాలు దాడి చేయడం పట్ల భారత్ తీవ్ర నిరసన తెలియజేసింది. స్థానిక ప్రభుత్వం అక్కడ ఎన్నికల పేరిట నిర్వహించిన తంతుని ప్రజలు తిరస్కరిస్తున్నట్లు స్పష్టమైందని మన విదేశీ వ్యవహారాల ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ప్రజలపై విరుచుకుపడ్డ పాక్ తాజా చర్యల వల్ల 40 మంది ప్రాణాలు కోల్పోగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ దమన నీతిని అంతర్జాతీయ సమాజం పరిశీలించి ఆ దేశానికి బుద్ధి చెప్పాలని జైస్వాల్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ లద్దాక్ భారతదేశంలో అవిభాజ్యమైనవని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**S/B – RANDHIR JAISWAL**

**NSD**

--------------------------

**JAISHANKAR-IRAN FM**

పశ్చిమసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల పట్ల భారత్ ఆందోళన చెందుతున్నట్లు మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కి తెలియజేశారు. నిన్న సాయంత్రం అరాగ్చితో జరిపిన టెలిఫోన్ సంభాషణలో వాణిజ్య నౌకలు, ప్రయాణికులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని, ఇటువంటి చర్యలకు పాల్పడిన ఎవరిని భారత్ సమర్థించబోదని అన్నారు. భారత్ దౌత్యపరమైన చర్చలకే ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా చేసిన సోషల్ మీడియా పోస్టులో జయశంకర్ స్పష్టం చేశారు.

**NSD**

--------------------------

**MORN CWG MEDALS**

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో భారతీయ క్రీడాకారులు నిన్న అత్యుత్తమ ప్రతిభ కనపరిచి, జూడోలో 2 బంగారు పతకాలు, జావెలిన్ త్రోలో 2 పతకాలు, డి క్యాతలాన్ లో తొలి కాంస్య పతకం సాధించారు. కామన్వెల్త్ గేమ్స్ లో తొలిసారి జూడో విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించిన అస్మిత డే, హర్ష సింగ్ చరిత్ర సృష్టించారు. ఇక మహిళల 57 కిలోల విభాగంలో యామిని మౌర్య మరో రజత పతకాన్ని అందించారు. అథ్లెటిక్స్ లో ఒలింపియన్ నీరజ్ చోప్రా పురుషుల జావెలిన్ త్రోలో రజతాన్ని గెలుచుకోగా, యశ్వీర్ సింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. డీ క్యాతలాన్ లో తేజస్వి శంకర్ కాంస్యాన్ని సాధించి క్రీడా చరిత్రలో తన పేరు లిఖించుకున్నారు. ఇక భారతీయ బాక్సర్లు అత్యుత్తమ ప్రదర్శనతో సెమీ పైనల్లో స్థానాలను ఖరారు చేసుకున్నారు. 5 బంగారు, 12 వెండి, 6 రజత పతకాలతో మొత్తం 23 మెడల్స్ తో భారత్ 10వ స్థానంలో కొనసాగుతోంది. 128 పతకాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది.

**NSD**

--------------------------

**PM UK PM**

యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి పదవీ చేపట్టిన ఆండీ Burnham కు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేస్తూ ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

**NSD**

--------------------------

**SWATI** **MP-I**
**01.08.2026**

**PM-MESSAGE YOUTH**

Prime Minister Narendra Modi has said that abuse and hatred never solve anything. He appealed for compassion toward misguided youth who have gone astray, saying they should be guided onto the right path in the spirit of nation-building and national interest, rather than punished. In a video message posted on his social media handles, the Prime Minister referred to the recent incident at Jantar Mantar in National Capital, where abusive language was used against him and his late mother. He said the episode had been witnessed by people across the country and the world, adding that while the anger and disappointment in society over such conduct were understandable, childhood is also a phase of learning, making mistakes and correcting them.

Mr Modi said, instead of dragging such youngsters through court proceedings or subjecting them to social harassment, society should embrace them and show them the right path. He said he wished to forgive the children involved and appealed to people to accept the same spirit of compassion and understanding.

Emphasising the importance of guidance over punishment, the Prime Minister said young people who lose their way need support and positive direction so they can become responsible citizens.

Addressing the youth, Prime Minister Modi urged them to learn from their mistakes, move forward with confidence and dedicate themselves to nation-building. He said India is progressing rapidly and expressed the hope that every young person would also advance in life by pursuing their dreams and contributing to the country’s development.

Calling upon citizens to work together for the nation, the Prime Minister reiterated his message that abuse and hatred cannot resolve

problems. <><><>

**CB/ANUPAM MISHRA/MAIL/0446 HRS**

**PM-AP KARNATAKA VISIT**

Prime Minister Narendra Modi will be on a day visit to Andhra Pradesh and Karnataka tomorrow. In Andhra Pradesh, the Prime Minister will inaugurate the Alluri Sitarama Raju International Airport at Bhogapuram, Andhra Pradesh. Developed under the Public-Private Partnership mode at a cost of over **five thousand six hundred crore rupees**, the Greenfield airport has been designed to handle 6 million passengers annually. The airport is expected to provide a significant boost to tourism, trade, investment and employment generation in Andhra Pradesh while strengthening air connectivity in the region. The Prime Minister will lay the foundation stone of the ASIP Semiconductor Project at Visakhapatnam, being developed with an investment of over **four hundred sixty crore rupees**. It is Andhra Pradesh's first semiconductor manufacturing facility approved under the India Semiconductor Mission. The facility will manufacture around 96 million semiconductor chips annually and create high-skilled employment opportunities, while also fostering a robust ancillary ecosystem to support semiconductor manufacturing. Mr Modi will also lay the foundation stone for the Transmission System for Integration of Kurnool-IV Renewable Energy Zone - Phase-I 4.5 Gigawatt, being implemented by powergrid through a Special Purpose Vehicle, with an investment of about **Five thousand five hundred fifty crore rupees.**

Prime Minister will inaugurate the Transmission System for Kurnool Wind Energy Zone and Solar Energy Zone (Andhra Pradesh) - Part A and Part B, implemented at a cost of **around three thousand five hundred fifty crore rupees.** He will also inaugurate Transmission Scheme for Solar Energy Zone in Ananthapuram two thousand 500 Megawatt and Kurnool 1 thousand Megawatt, implemented by Powergrid at a cost of over **eight hundred crore rupees.** These transmission projects will enable the evacuation of power generated from the renewable energy zones in Kurnool and Ananthapuram and the transmission of power to beneficiaries across the country through the National Grid. After concluding his visit to Andhra Pradesh, Prime Minister will reach Mysuru, Karnataka, where he will

inaugurate the Swami Vivekananda Cultural Youth Centre - Viveka Smaraka. He will also address the gathering on the occasion. The Viveka Smaraka commemorates Swami Vivekananda's historic visit to Mysuru in November 1892 during his journey across India. Established at the historic Niranjana Math, the Viveka Smaraka is spread across a built-up area of over 81 thousand square feet and comprises a main building and an annex block. It houses a 4-D Experience Centre, an exhibition hall, an amphitheatre with a seating capacity of around 700 people, classrooms, conference rooms, a library, a reading room, a meditation and yoga hall, and a book stall. The centre also includes dedicated facilities for students preparing for competitive examinations.

**CABINET- PM- SSY**

The Union Cabinet has approved the Pradhan Mantri Surya Sarovar Yojana (PM-SSY) for development of floating solar photovoltaic projects with Energy Storage Systems. Addressing media in New Delhi after the Union Cabinet meeting today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the scheme has been approved with a total outlay of 5 thousand and 70 crore rupees. He said, the scheme envisages the development of five thousand Mega Watt of Floating Solar Photovoltaic projects with co-located Energy Storage Systems having a minimum storage capacity of two hours totalling ten thousand MWh. Mr Vaishnaw said that for this no additional land acquisition is required and it will create an opportunity for productive use of existing reservoirs, canals and industrial ponds. The duration of the scheme will of five years.

( Byte- Ashwini Vaishnaw )

**CABINET- SAMUDRA MANTHAN**

The Union Cabinet has given its nod to the National Offshore Exploration Scheme- Samudra Manthan, with an approved outlay of 84 thousand and 84 crore rupees for implementation up to Fiancial year 2030-31. Addressing media in New Delhi, InfoRmation and Broadcasting Minister Ashwini Vaishnaw said, the Scheme encompasses a comprehensive set of interventions across the offshore exploration value chain.

**CABINET- PM-KISAN**

The Union Cabinet has given its approval to the continuation of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) Scheme from 2026-27 to 2030-31. Addressing media, Information and Broadcasting Minister Ashwini Vaishanw said, a total financial outlay of 3.15 lakh crore rupees has been approved for this Scheme during the period of five years. Mr Vaishnaw said, the approval reiterates the Government's commitment that the prosperity of farmers forms the foundation of the nation's prosperity. He said, through the PM-KISAN Scheme, timely and transparent income support is being provided to eligible farmer families through the Direct Benefit Transfer (DBT) system. Mr Vaishnaw informed that more than 4.47 lakh crore rupees have been transferred directly into farmers' bank accounts through 23 installments so far. He said, the assistance provided under PM-KISAN has enabled farmers to make timely investments in seeds, fertilizers, irrigation, agricultural machinery and other agricultural requirements.

(**Byte- Ashwini Vaishnaw )**

**SWATI MP-II 01.08.2026**

**MORN CWG MEDALS**

At the Commonwealth Games in Glasgow, India delivered another outstanding performance yesterday, clinching two historic gold medals in Judo, securing a memorable double podium finish in the Men's Javelin Throw, winning a first-ever bronze medal in the Decathlon, and booking places for 10 boxers in their respective finals.

Judokas Asmita Dey and Harsh Singh scripted history by becoming India's first-ever Commonwealth Games gold medallists in the sport. Asmita clinched the women's 48-kilogram title after defeating Canada's Heidi Quach in the golden score, while Harsh defeated Australian Olympian Joshua Katz to win the yellow metal in Men's 60-kilogram category. Yamini Mourya added a silver in the women's 57-kilogram event, giving India its best-ever Commonwealth Games campaign in judo with two gold and one silver medal.

In Athletics, Olympic champion Neeraj Chopra won silver in the Men's

javelin throw with a season-best effort of 85.83 metres. Sri Lanka's Rumesh Tharanga Pathirage claimed gold with a throw of 89.75 metres, while India's Yashvir Singh secured bronze with a personal-best effort of 85.41 metres on his final attempt. Tejaswin Shankar also created history by becoming the first Indian to win a Commonwealth Games medal in the decathlon, claiming bronze.

India's boxers also delivered an outstanding performance, with 10 pugilists winning their respective semi-final bouts to enter the finals. They are : Sakshi Chaudhary in Women's 51 kg, Preeti Pawar in Women's 54kg, Jaismine Lamboria in Women's 57 kg, Priya Ghanghas in Women's 60kg, Arundhati Choudhary in Women's 70 kg and Lovlina Borgohain in Women's 75kg, Jadumani Singh in Men's 55kg, Sachin Siwach in Men's 60kg, Ankush Panghal in Men's 80kg and Narender Berwal in Men's 90(Plus) kg.

In lawn bowls, Navneet Singh and Dinesh Kumar registered their fourth consecutive victory in the Men's Pairs event, while Nayanmoni Saikia won her women's singles match.

However, it was a disappointing outing for India's cyclists. Dinesh Kumar and Harshveer Singh Sekhon failed to qualify for the men's 4,000-metre individual pursuit, while no Indian rider advanced in the men's keirin event.

India is currently placed 10th in the overall medal standings with 23 medals—five gold, 12 silver and six bronze. Australia continues to top the table with 128 medals, including 55 gold.

**RR/NET/0623 Hrs**

**Randhir Jaiswal**

India has said, the so-called elections in Pakistan occupied Jammu and Kashmir (PoJK) stand as a humiliating rejection of the Pakistani establishment. Briefing media in New Delhi, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, Pakistani establishment continues to unleash ruthless force against peaceful civilians in PoJK. He said the crackdown has resulted in the tragic death of over 40 civilians and serious injuries to many. The spokesperson said, facing a violent regime, the people have requested international organizations for an independent investigation into the unlawful killings. India urged the international community to scrutinize Pakistan’s actions and hold it accountable for its atrocities.

**SWATI MP-I 01.08.2026**

**PM-UK PM**

Prime Minister Narendra Modi spoke with the Prime Minister of the United Kingdom Andy Burnham and congratulated him on assuming office. In a social media post yesterday, Mr Modi said, during their conversation they agreed to work together across sectors such as Technology, Innovation, Defence, Security, Clean Energy, Education and people-to-people ties and take the India-UK Comprehensive Strategic Partnership to new heights. He added that both nations will also collaborate closely to fully harness the trade and investment opportunities presented by the recently operationalized India-UK Comprehensive Economic and Trade Agreement, for the shared prosperity and well-being of people of India and UK. The Prime Minister also conveyed his best wishes to his UK counterpart for a successful tenure. <><><>

**CB/PRIYA/0530**

**SWATI MP-I 01.08.2026**

**JAISHANKAR-IRAN FM**

External Affairs Minister Dr S Jaishankar spoke to his Iranian counterpart Abbas Araghchi last evening and conveyed India’s deep concerns over the ongoing hostilities in the West Asia region. During the telephonic conversation, Dr Jaishankar strongly urged that attacks on commercial shipping and seafarers be avoided under any circumstance. He stressed that India condemns any such attack by any party. The External Affairs Minister said in a social media post that he was also apprised of Iran’s perspective of current developments and discussions, which are underway. He said India is always supportive of dialogue and diplomacy.

**CB/PRIYA/ANAND/0520**